జ్వాల తెలుగు న్యూస్

RNI NO: TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

28 మార్చి 2026 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 118

# మరణ మృదంగం




**ప్రమాదకర రహదారులు**

**రోడ్డు భద్రతపై ప్రశ్నలు**

**అధికారుల నిర్లక్ష్యంపై వెల్లువెత్తుతున్న విమర్శలు**

**రహదారి ఇంజనీరింగ్ లోపాలతోనే 60 శాతం ప్రమాదాలు**

**డెస్క్, మార్చి 27 :** దేశవ్యాప్తంగా రహదారులు రక్తాసిక్తమవుతున్నాయి. అత్యాధునిక ఎక్స్‌ప్రెస్‌వేలు, జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతున్నా, వాటిపై ప్రయాణం మాత్రం ప్రాణాపాయంగా మారుతోంది. తాజా నివేదికల ప్రకారం, గడిచిన ఏడాదిలో దేశంలో సుమారు 4.80 లక్షల రోడ్డు ప్రమాదాలు సంభవించగా, అందులో 1.77 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. అంటే ప్రతిరోజూ సగటున 485 మంది మరణిస్తున్నారనే చేదు నిజం వెల్లడవుతోంది. తాజాగా మార్చి 26న ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం వద్ద జరిగిన ప్రైవేటు బస్సు ప్రమాదంలో 13 మంది సజీవ దహనం కావడం రహదారి భద్రతపై ఉన్న డొల్లతనాన్ని మరోసారి బయటపెట్టింది. రహదారి ప్రమాదాలకు కేవలం అతివేగం లేదా డ్రైవర్ల అజాగ్రత్త మాత్రమే కారణం కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. జాతీయ స్థాయిలో జరిగిన తాజా అధ్యయనం ప్రకారం, సుమారు 59 శాతం మరణాలు వాహన చోదకుల తప్పిదం లేకుండానే జరుగుతున్నాయి. రహదారి నిర్మాణంలో ఉన్న లోపాలు, సరైన మలుపులు లేకపోవడం, 'బ్లాక్ స్పాట్స్' గుర్తించడంలో వైఫల్యం వంటి అంశాలు మృత్యువుకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం దాదాపు 350 బ్లాక్ స్పాట్లను గుర్తించినట్లు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో వాటి సవరణ ప్రక్రియ నత్తనడకన సాగుతుండటం గమనార్హం.

అధికారుల పర్యవేక్షణ లోపం కూడా ఈ ప్రమాదాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు వాహనాలు, అనుమతి లేని భారీ వాహనాల రాకపోకలను అరికట్టడంలో

మిగతా 2లో



# హోర్ముజ్ సెగలు.. 'టీమ్ ఇండియా' అస్త్రం!

**యుద్ధం పశ్చిమాసియాలో.. వ్యూహం న్యూఢిల్లీలో..**

**రాష్ట్రాల సీఎంలతో ప్రధాని 'వార్ రూమ్' భేటీ!**

**న్యూఢిల్లీ మార్చి 27:** ప్రపంచ చమురు నాడి 'హోర్ముజ్ జలసంధి'. ఇప్పుడు ఆ నాడిపై యుద్ధం నీడలు కమ్ముకున్నాయి. పశ్చిమాసియాలో ముదురుతున్న ఘర్షణలు, హోర్ముజ్ మూసివేత భయాలు భారత ఆర్థిక వ్యవస్థకు పెను సవాలుగా మారాయి. ఈ 'అంతర్జాతీయ సెగ' సామాన్యుడి వంటగదికి తగలకుండా ఉండేందుకు ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా రంగంలోకి దిగారు. శుక్రవారం సాయంత్రం దేశంలోని కీలక రాష్ట్రాల ముఖ్యమంత్రులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కేవలం ఒక సమీక్ష కాదు.. ఇది ఒక 'ఎకనామిక్ డిఫెన్స్ స్ట్రాటజీ'.

**'టీమ్ ఇండియా' స్పిరిట్: కోవిడ్ తరహా పోరాటం**

సమావేశంలో ప్రధాని మోదీ రాష్ట్రాలకు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. "మనం కోవిడ్ మహమ్మారిని ఎలాగైతే కలిసికట్టుగా జయించామో, ఇప్పుడు ఈ అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభాన్ని కూడా అదే 'టీమ్ ఇండియా' స్ఫూర్తితో ఎదుర్కోవాలి" అని పిలుపునిచ్చారు.

**ఐదు అంశాల అత్యవసర కార్యాచరణ :** ప్రధాని నేతృత్వంలోని ఈ 'వార్ రూమ్' భేటీలో ప్రధానంగా ఐదు అంశాలపై దిశానిర్దేశం జరిగింది: పెట్రోల్, డీజిల్ సరఫరాలో అంతరాయం కలగకుండా రాష్ట్రాలు తమ నిల్వలను పర్యవేక్షించాలి. హోర్ముజ్ సంక్షోభం వల్ల ఎల్‌పీజీ దిగుమతులకు ఆటంకం కలగకుండా ముందస్తు చర్యలు. రవాణా సాకుతో నిత్యావసర వస్తువుల ధరలు పెంచే 'కృత్రిమ కొరత' సృష్టించే వారిపై కఠిన చర్యలు. ఎరువుల

మిగతా 2లో

# నైతికత వేరు చట్టం వేరు



**అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు!**

**వివాహితుడితో సహజీవనం నేరం కాదు..**

**మేజర్ల ఇష్టానిదే పైచేయి!**

2

భారతీయ సమాజంలో 'వివాహం' అనేది ఒక పవిత్ర బంధం. కానీ, మారుతున్న కాలంలో 'వ్యక్తిగత స్వేచ్ఛ' అనే రాజ్యాంగ హక్కు ఆ పవిత్రతకు, సామాజిక కట్టుబాట్లకు సవాలు విసురుతోంది. తాజాగా అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఇదే అంశాన్ని మరోసారి చర్చకు తెరలేపింది. వివాహితుడైన వ్యక్తితో ఒక మేజర్ యువతి కలిసి ఉండటం నేరం కాదని కోర్టు తేల్చి చెప్పడం, న్యాయ వ్యవస్థలో వస్తున్న మార్పులకు అద్దం పడుతోంది.

# కొత్త పార్టీ కొలువు

**మేడ్చల్ వేదికగా పార్టీ ఆవిర్భావం..**

**'డాడీ, మోడీ, చిన్న మోడీ'లపై పోరాటమే లక్ష్యం!**

**ఏప్రిల్ 25న కవిత రాజకీయ శంఖారావం!**



2

# అసెంబ్లీలో ఆటలేంటీ ?

**మేమేం ఒలింపిక్స్‌కు వెళ్లడం లేదు..**

**ముందు చర్చ.. తర్వాతే ఆట**

**సర్కార్‌పై కేటీఆర్ 'పవర్‌ఫుల్' సెటైర్లు!**

**ప్రజాసమస్యల 'అవుట్'**

**ఎమ్మెల్యేల 'గేమ్స్' ఇన్..**

**బీఆర్ఎస్ సంచలన బహిష్కరణ**



2



# డ్రైవర్ 'లైన్' దాటాడు..

**14 ప్రాణాలు గాలిలో కలిశాయి!**

**నిద్రమత్తులో రాంగ్ రూట్..**


**టిప్పర్ ట్యాంకును ఢీకొట్టడంతోనే అగ్నిగుండంగా బస్సు!**

**అమరావతి మార్చి 27:** రాయవరం సమీపంలో గురువారం తెల్లవారుజామున సంభవించిన భీకర బస్సు ప్రమాదంపై పోలీసు, అగ్నిమాపక శాఖల ప్రాథమిక విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి. 14 మంది సజీవ దహనానికి డ్రైవర్ అజాగ్రత్త, నిబంధనల ఉల్లంఘనే ప్రధాన కారణాలని అధికారులు తేల్చారు.

**మృత్యువుకు దారితీసిన ఆ 'ఎస్'మలుపు:** పోలీసుల విచారణ ప్రకారం, ప్రమాదం జరిగిన తీరు ఇలా ఉంది తెల్లవారుజామున డ్రైవర్ నిద్రమత్తులో ఉండటంతో, రోడ్డుపై ఉన్న 'ఎస్' ఆకారపు మలుపు వద్ద వాహనంపై నియంత్రణ కోల్పోయాడు. వేగంగా వెళ్తున్న బస్సు తన లేన్ వదిలి రాంగ్ లేన్‌లోకి దూసుకెళ్లి, ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను ఢీకొట్టింది. టిప్పర్ డ్రైవర్ ప్రమాదాన్ని తప్పించేందుకు కుడివైపునకు తిప్పినప్పటికీ, బస్సు నేరుగా టిప్పర్ డీజిల్ ట్యాంకును బలంగా ఢీకొట్టింది. ట్యాంకు పగిలి డీజిల్ ఒక్కసారిగా బస్సుపై చిమ్మడంతో క్షణాల్లో మంటలు వ్యాపించి బస్సు అగ్నిగుండంగా మారింది.

**నిబంధనల ఉల్లంఘనల పరంపర:** విచారణలో కేవలం డ్రైవర్ తప్పిదమే కాకుండా, ప్రయాణ సంస్థల నిర్లక్ష్యం కూడా బయటపడింది డ్రైవర్‌కు రోడ్డు మార్కింగ్‌లపై, లేన్ క్రమశిక్షణపై కనీస అవగాహన లేదని అధికారులు గుర్తించారు. కాంట్రాక్ట్ క్యారియర్‌గా అనుమతి పొందిన ఈ బస్సును, నిబంధనలకు విరుద్ధంగా దారిపొడవునా ప్రయాణికులను ఎక్కించుకుంటూ 'స్టేజీ క్యారియర్'గా వాడుతున్నారు. బస్సులో త్వరగా మంటలు అంటుకునే వస్తువులు ఉండటం వల్ల మంటలు వేగంగా వ్యాపించాయి.

మిగతా 2లో



**ఐటీ ఉచ్చులో 'బంగారు బాబు'!**

**1.4 కిలోల బంగారం సీజ్..**

**12 గంటల పాటు విమానాశ్రయంలోనే విచారణ!**

**ఎయిర్‌పోర్ట్ హైడ్రామా**

2

# రాములోరి పెళ్లి..

**లోకానికే కనువిందు!**

**భద్రాద్రిలో ముత్యాల తలంబ్రాల మురిపెం..**

**అభిజిత్ లగ్నాన జగదభిరాముడి కల్యాణం!**

**ఒంటిమిట్టలో మొదలైన బ్రహ్మ సంబరం..**

**ఏప్రిల్ 1న వెన్నెల వెలుగులో సీతయ్యమ్మ పరిణయం!**



**భద్రాచలం/ఒంటిమిట్ట, మార్చి 27:** తెలుగు నేల రామనామ స్మరణతో పులకించిపోయింది. అటు గోదావరి తీరం, ఇటు ఏకశిలా నగరం.. రెండు క్షేత్రాలూ భక్త సముద్రాన్ని తలపించాయి. లోక రక్షకుడైన శ్రీరామచంద్రుడు, జగన్మాత సీతమ్మను మనువాడే అద్భుత ఘట్టాన్ని చూసి భక్తకోటి తరించింది.

**భద్రాద్రిలో ఆధ్యాత్మిక హోరు.. మురిసిన మిథిలా ప్రాంగణం**

భద్రాచలంలోని మిథిలా స్టేడియం ఆధ్యాత్మిక రససాగరమైంది. వేద పండితుల మంత్రోచ్చారణలు, భక్తుల జయజయధ్వానాల మధ్య అభిజిత్ లగ్నంలో సీతారాముల కల్యాణం అంగరంగ

మిగతా 2లో

## హోర్ముజ్ సెగలు..

## 'టీమ్ ఇండియా' అస్త్రం!

సరఫరాకు ఎట్టి పరిస్థితుల్లోనూ విఘాతం కలగకూడదు. కేంద్రం తీసుకునే విధాన నిర్ణయాలను క్షేత్రస్థాయిలో అమలు చేసే బాధ్యత రాష్ట్రాలదే.

**రాజకీయాలకు అతీతంగా.. దేశం కోసం!**
ఈ సమావేశంలో రాజకీయ విభేదాలను పక్కన పెట్టి దేశం కోసం ముఖ్యమంత్రులంతా ఏకమయ్యారు.

**పాల్గొన్న రాష్ట్రాల సీఎంలు:** చంద్రబాబు నాయుడు (ఏపీ), రేవంత్ రెడ్డి (తెలంగాణ), యోగి ఆదిత్యనాథ్ (యూపీ), దేవేంద్ర ఫడ్నవిస్ (మహారాష్ట్ర) సహా పలు రాష్ట్రాల సీఎంలు పాల్గొన్నారు.
కేంద్ర బృందం: అమిత్ షా (హోం), రాజ్‌నాథ్ సింగ్ (రక్షణ) వంటి కీలక మంత్రులు ప్రధాని వెంటే ఉండి భద్రతా పరమైన అంశాలను పర్యవేక్షించారు.

**హోర్ముజ్ జలసంధి ఎందుకు ఇంత కీలకం?**
ప్రపంచవ్యాప్తంగా రవాణా అయ్యే చమురులో దాదాపు 21% ఈ సన్నని జలసంధి గుండానే వెళ్తుంది. ఇది మూతపడితే భారత్ దిగుమతి చేసుకునే చమురు ధరలు ఆకాశాన్నంటుతాయి. అందుకే ప్రధాని ఉభయసభల్లోనూ దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తూ, దేశాన్ని ముందే అప్రమత్తం చేశారు. గ్లోబల్ సంక్షోభం వేళ భారత్ తన అంతర్గత బలాన్ని చాటుకోవాల్సిన సమయం వచ్చింది. ప్రధాని పిలుపునిచ్చినట్లుగా రాష్ట్రాలు మరియు కేంద్రం ఒకే తాటిపై నిలిస్తే, హోర్ముజ్ జలసంధి మూతపడినా.. భారత ప్రగతి చక్రం ఆగదు!

## డ్రైవర్ 'లైన్' దాటాడు..

అవగాహన లేదని అధికారులు గుర్తించారు. కాంట్రాక్ట్ క్యారియర్‌గా అనుమతి పొందిన ఈ బస్సును, నిబంధనలకు విరుద్ధంగా దారిపొడవునా ప్రయాణికులను ఎక్కించుకుంటూ 'స్టేజీ క్యారియర్'గా వాడుతున్నారు. బస్సులో త్వరగా మంటలు అంటుకునే వస్తువులు ఉండటం వల్ల మంటలు వేగంగా వ్యాపించాయి.

**డీఎన్ఏ పరీక్షలతోనే గుర్తింపు:** తొలుత 13 మంది మరణించగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందడంతో మృతుల సంఖ్య 14కు చేరింది. మృతదేహాలు పూర్తిగా కాలిపోయి గుర్తుపట్టలేనంతగా మారడంతో, ఫోరెన్సిక్ నిపుణులు డీఎన్ఏ పరీక్షలు నిర్వహించి బాధితులను గుర్తించే ప్రక్రియను చేపట్టారు. ఆ తర్వాతే మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.

**డ్రైవర్ వాదన వర్సెస్ వాస్తవం:** పోలీసు విచారణలో డ్రైవర్ "స్టీరింగ్ స్ట్రక్ అయ్యింది" అని తప్పించుకునే ప్రయత్నం చేసినప్పటికీ, అధికారులు మాత్రం అది పక్కాగా నిద్రమత్తు వల్ల జరిగిన ప్రమాదమేనని విశ్లేషిస్తున్నారు. ఈ ఘటన రవాణా శాఖ పర్యవేక్షణ లోపాన్ని ఎండగట్టింది. ఇకనైనా ప్రైవేటు బస్సుల ఫిట్‌నెస్, డ్రైవర్ల పని గంటలపై కఠిన ఆంక్షలు విధించకపోతే ఇలాంటి మారణకాండలు పునరావృతమవుతూనే ఉంటాయి.

## సూపర్‌వైజర్‌పై కోపమా?

## రాజధానిపై కుట్రనా?

**తుళ్లూరు మార్చి27:** అమరావతిలో వరుసగా ఎగిసిపడుతున్న మంటలు కేవలం ప్రమాదాలు కావు.. అవి పక్కా స్కెచ్‌తో జరిగిన దాడులనే అనుమానాలు ఇప్పుడు నిజమవుతున్నాయి. కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తిని బూడిద చేసిన రాయపూడి అగ్నికాండ కేసులో సిట్ అధికారులు ఒక కీలక వ్యక్తిని అదుపులోకి తీసుకోవడంతో ఈ విచారణ మలుపు తిరిగింది.

**పక్కాగా దొరికిపోయిన 'వాచ్‌మెన్'**
ప్రమాదం జరిగిన సమయంలో అక్కడే ఉన్న సెక్యూరిటీ గార్డును విచారించిన సిట్ బృందానికి, అతని మాటల్లో పొంతన లేకపోవడం తొలి క్లూ ఇచ్చింది. నిందితుడి మొబైల్ సిగ్నల్స్, కాల్ డేటా మరియు ఘటనా స్థలంలో లభించిన క్లూస్ ఆధారంగా అతడిని పోలీసులు తమ స్టైల్లో ప్రశ్నించారు. రాయపూడి సమీపంలోని ముఖ్య కార్యదర్శుల బంగ్లాల వద్దకు నిందితుడిని తీసుకెళ్లిన పోలీసులు, పైపులకు నిప్పు ఎలా పెట్టాడో ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.

**వ్యక్తిగత కక్షా? లేక వెనుక ఎవరైనా ఉన్నారా?**
ప్రాథమిక విచారణలో వినిపిస్తున్న మాట ప్రకారం.. తనపై ఉండే సూపర్‌వైజర్‌పై ఉన్న కోపంతోనే ఈ పని చేశానని నిందితుడు చెబుతున్నాడు. అయితే పోలీసులు మాత్రం ఈ వాదనను పూర్తిగా నమ్మడం లేదు మార్చి 11న రూ. 9 కోట్ల విలువైన ఎల్ అండ్ టీ పైపులు దగ్ధమయ్యాయి. మళ్లీ ఇప్పుడు రాయపూడిలో ప్రమాదం జరిగింది. ఈ **రెండింటికీ ఏమైనా లింక్ ఉందా?**
ఒక సాదాసీదా సెక్యూరిటీ గార్డు ఇంత పెద్ద సాహసం ఒంటరిగా చేశాడా? లేక వెనుక నుండి ఎవరైనా నడిపిస్తున్నారా? రాజధాని పనులను అడ్డుకోవాలనే ఉద్దేశంతో ఎవరైనా కుట్ర పన్నారా? అనే కోణంలో 4 ప్రత్యేక బృందాలు కాల్ మ్యాపింగ్ చేస్తున్నాయి.

**తదుపరి అడుగు..**ప్రస్తుతం అదుపులో ఉన్న నిందితుడిని రహస్య ప్రాంతంలో విచారిస్తున్నట్లు సమాచారం. అతను ఇచ్చిన సమాచారం ఆధారంగా మరికొందరు వ్యక్తులను కూడా విచారించే అవకాశం ఉంది. ఈ కుట్ర మూలాలు ఎక్కడున్నాయో తేల్చేందుకు అదనపు ఎస్పీ రవికుమార్ నేతృత్వంలోని బృందం కాల్ డేటాను జల్లెడ పడుతోంది. అమరావతిలో ఎగిసిపడుతున్న ఈ మంటలు కేవలం పైపులను మాత్రమే కాదు, రాజధాని నిర్మాణ వేగాన్ని కూడా దెబ్బతీసే ప్రయత్నంలా కనిపిస్తున్నాయి. నిందితుడు చెప్పే 'వ్యక్తిగత కక్ష' వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరో తేలాల్సి ఉంది.

## కళ్యాణం.. కమనీయం

### ప్రశాంత్ నగర్ పార్కులో వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణం భక్తులకు అన్నదాన.

**(స్పెషల్ కరస్పాండెంట్) షాద్ నగర్,మార్చి,27,మెదక్ టుడే న్యూస్:** షాద్‌నగర్ పట్టణంలోని ఏడవ వార్డులో గల ప్రశాంత్ నగర్ పార్కులో ప్రశాంత్ నగర్, సుభాష్ నగర్ వాసుల ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా వైభవంగా నిర్వహించారు. కాలనీ పెద్దలు మధుసూదనాచారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో జరిగింది.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున కాలనీవాసులు, మహిళా భక్తులు హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కళ్యాణోత్సవానికి ముందు మహిళా భక్తులు సీతారాముల వారికి ఎదురుకోళ్లు నిర్వహించి, ఊరేగింపును ఘనంగా చేపట్టారు.అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భక్తులను సత్కరించారు. ఈ వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించారు.మొత్తంగా ఈ శ్రీ సీతారామ కళ్యాణోత్సవం భక్తి, భవ్యతల సమ్మేళనంగా ప్రశాంత్ నగర్ పార్కులో ఘనంగా నిలిచింది.

## మరణ మృదంగం

రవాణా శాఖ విఫలమవుతోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో మరియు మధ్యాహ్నం వేళల్లో హైవేలపై పెట్రోలింగ్ వ్యవస్థ నామమాత్రంగానే ఉంటోంది. పార్లమెంటరీ కమిటీ తాజాగా 'నేషనల్ హైవే సేఫ్టీ పెట్రోల్' అనే ప్రత్యేక విభాగం అవసరమని సిఫార్సు చేసిందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. 'గోల్డెన్ అవర్' అని పిలిచే తొలి అర గంటలో బాధితులకు వైద్యం అందకపోవడం వల్ల మరణాల సంఖ్య మరింత పెరుగుతోంది. రవాణా శాఖా మంత్రి నితిన్ గడ్కరీ గారు ఇటీవల సడక్ సురక్ష అభియాన్ కార్యక్రమంలో మాట్లాడుతూ, రహదారి భద్రత కోసం 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగా రాబోతున్న 'రోడ్డు సేఫ్టీ బిల్లు 2026' ద్వారా కఠినమైన నిబంధనలు అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. వాహనాల్లో ఆరు ఎయిర్‌బ్యాగులు తప్పనిసరి చేయడం, లైసెన్సుల జారీలో పారదర్శకత పెంచడం వంటి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అయినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ లోపాలను సరిదిద్దకుండా కేవలం జరిమానాలు పెంచడం వల్ల ప్రయోజనం ఉండదని సామాజిక కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లోని జాతీయ రహదారులు 44 మరియు 65 లపై ప్రమాదాల తీవ్రత ఎక్కువగా ఉంది. హైదరాబాద్ శివార్లలోని రహదారులు మృత్యుపాశాలుగా మారుతున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి, ప్రమాదకరమైన మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు, రహదారులపై వెలుతురును పెంచాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల భాగస్వామ్యం కూడా ఇందులో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీటు బెల్టు ధరించడం ద్వారా ప్రాణ నష్టాన్ని కొంతవరకు నివారించవచ్చని భద్రతా నిపుణులు సూచిస్తున్నారు.

## రాములోరి పెళ్లి..

వైభవంగా జరిగింది. తెలంగాణ ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. కల్యాణ వేడుకకు ముందే ఆలయ పునర్నిర్మాణం కోసం 351 కోట్ల రూపాయలతో చేపట్టే పనులకు సీఎం భూమిపూజ నిర్వహించారు. ఇది భద్రాద్రి భక్తులకు నూతన ఉత్తేజాన్ని ఇచ్చింది. కల్యాణ వేడుక ముగిసినా భక్తుల రద్దీ తగ్గలేదు. శనివారం జరగనున్న స్వామివారి పట్టాభిషేక మహోత్సవం కోసం పోలీసులు, జిల్లా యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేశారు.

**ఒంటిమిట్టలో వెలిసిన వైభవం.. బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ**
కడప జిల్లాలోని ఒంటిమిట్ట కోదండ రామాలయం వార్షిక బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధమైంది. టీటీడీ ఆగమ శాస్త్ర పండితుల ఆధ్వర్యంలో గరుడ పటాన్ని ధ్వజస్తంభంపై ఎగురవేయడంతో ఉత్సవాలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. లోక కల్యాణాన్ని వీక్షించేందుకు ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తూ చేసిన ఈ ఘట్టం భక్తులను ఆకట్టుకుంది.

**సీఎం చంద్రబాబు రాక:** ఏప్రిల్ 1న ఒంటిమిట్టలో జరిగే ప్రసిద్ధ సీతారాముల కల్యాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు హాజరుకానున్నారు. లక్ష మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ అన్ని వసతులు కల్పిస్తోంది.



## నైతికత వేరు.. చట్టం వేరు

**ప్రయాగ్‌రాజ్ మార్చి 27:** వ్యక్తిగత స్వేచ్ఛ విషయంలో న్యాయస్థానం మరోసారి కీలక నిర్ణయం తీసుకుంది. వివాహితుడైన వ్యక్తితో మేజర్ అయిన మహిళ పరస్పర అంగీకారంతో సహజీవనం చేయవచ్చునని, అది ఏ చట్టం ప్రకారం నేరం కాదని అలహాబాద్ హైకోర్టు స్పష్టం చేసింది. సమాజం చూసే 'నైతికత'కు, రాజ్యాంగం కల్పించిన 'చట్టబద్ధమైన హక్కు'లకు మధ్య స్పష్టమైన గీత గీసింది.

**కేసు నేపథ్యం: ప్రేమ వర్సెస్ పోలీస్ కేసు**
ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్‌కు చెందిన 18 ఏళ్ల అనామిక, వివాహితుడైన నేత్రపాల్ అనే వ్యక్తితో కలిసి జీవిస్తోంది. నేత్రపాల్ తన కుమార్తెను ప్రలోభపెట్టి తీసుకెళ్లాడని అనామిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 87 కింద కేసు నమోదైంది.తమపై ఉన్న కేసును కొట్టివేయాలని, ప్రాణ రక్షణ కల్పించాలని కోరుతూ ఈ జంట హైకోర్టును ఆశ్రయించింది.

**జడ్జిమెంట్ హైలైట్స్: ధర్మాసనం కీలక వ్యాఖ్యలు**
జస్టిస్ జేజే మునీర్, జస్టిస్ తరుణ్ సక్సేనాలతో కూడిన ధర్మాసనం ఈ కేసులో కీలక అంశాలను ప్రస్తావించింది ఇద్దరు మేజర్లు తమ ఇష్టప్రకారం కలిసి జీవించాలని నిర్ణయించుకున్నప్పుడు, అందులో నేరపూరిత కోణం ఏమీ ఉండదు. సమాజం దీనిని అనైతికంగా భావించవచ్చు, కానీ చట్టం దృష్టిలో ఇద్దరు వ్యక్తుల అంగీకారం ముఖ్యం. జంటకు రక్షణ కల్పించడంలో విఫలమైన పోలీసులపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధితులకు ఏ హాని జరగకుండా చూడాల్సిన బాధ్యత స్థానిక ఎస్పీదేనని తేల్చి చెప్పింది.

**పరువు హత్యల పై హెచ్చరిక:** తమ కుటుంబ సభ్యుల నుండి ప్రాణహాని ఉందని అనామిక వ్యక్తం చేసిన ఆందోళనపై కోర్టు తీవ్రంగా స్పందించింది. అనామిక ఇంటికి వెళ్లడం కానీ, ఫోన్ లేదా ఇతర మార్గాల ద్వారా వారిని వేధించడం కానీ చేయకూడదని హెచ్చరించింది. ఈ కేసును ఏప్రిల్ 8కి వాయిదా వేస్తూ, అప్పటివరకు జంటకు పూర్తి భద్రత కల్పించాలని ఆదేశించింది.

**ఈ తీర్పు ఎందుకు ముఖ్యం:** ఈ తీర్పు భవిష్యత్తులో ఇలాంటి కేసులకు ఒక మార్గదర్శకంగా నిలవనుంది. వివాహేతర సంబంధాలు లేదా సహజీవనం సామాజికంగా ఆమోదయోగ్యం కాకపోవచ్చు కానీ, అది నేరం కాదని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులకు ఇది కొనసాగింపుగా కనిపిస్తోంది.

**సెక్షన్ 87 అంటే ఏమిటి:** మీకు తెలుసా కొత్తగా వచ్చిన భారతీయ న్యాయ సంహితలో సెక్షన్ 87 అనేది "మాయమాటలు చెప్పి లేదా ప్రలోభపెట్టి మహిళను తీసుకెళ్లడం" అనే అంశానికి సంబంధించింది. అయితే బాధితురాలు స్వయంగా తను ఇష్టపూర్వకంగానే వెళ్లానని చెబితే ఈ సెక్షన్ వర్తించదని కోర్టు పునరుద్ఘాటించింది.

## హోర్ముజ్ సెగలు.. 'టీమ్ ఇండియా' అస్త్రం!

**న్యూఢిల్లీ మార్చి 27:** పశ్చిమాసియాలో ముదురుతున్న ఘర్షణలు ప్రపంచ ఇంధన సరఫరా వ్యవస్థను గడగడలాడిస్తున్నాయి. ముఖ్యంగా ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి మూతపడే అవకాశాలు ఉండటంతో, భారత్ అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ దేశ భవిష్యత్తు దృష్ట్యా అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

**'టీమ్ ఇండియా' స్ఫూర్తితోనే విజయం**
సమావేశంలో ప్రధాని మోదీ ప్రధానంగా 'సమిష్టి పోరాటం' గురించి ప్రస్తావించారు గతంలో మహమ్మారిని కేంద్ర, రాష్ట్రాలు కలిసి ఎలాగైతే ఎదుర్కొన్నాయో, ఇప్పుడు ఈ అంతర్జాతీయ సంక్షోభాన్ని కూడా అలాగే ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. కేంద్రం ఎన్ని చర్యలు తీసుకున్నా, వాటి ఫలితాలు సామాన్యుడికి చేరాలంటే రాష్ట్రాల సహకారం అనివార్యమని స్పష్టం చేశారు.

**ఐదు ప్రధాన సవాళ్లు**
ఎట్రోల్, డీజిల్: అంతర్జాతీయ సరఫరా దెబ్బతిన్నా, దేశీయంగా నిల్వలు నిరంతరాయంగా ఉండేలా చూడటం. వంటగ్యాస్ కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లు.సాగు పనులకు ఆటంకం కలగకుండా ఎరువుల లభ్యతను పర్యవేక్షించడం. రవాణా ఖర్చులు పెరిగిన సాకుతో వస్తువుల ధరలు ఆకాశాన్నంటకుండా చూడటం. అత్యవసర పరిస్థితుల కోసం ప్రతి రాష్ట్రం ఒక 'యాక్షన్ ప్లాన్' సిద్ధం చేసుకోవాలని సూచన.

సమావేశంలో పాల్గొన్న ప్రముఖులుఈ హై-లెవల్ మీటింగ్‌లో కేంద్ర మంత్రులతో పాటు కీలక రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు కేంద్రం: అమిత్ షా (హోం మంత్రి), రాజ్‌నాథ్ సింగ్ (రక్షణ మంత్రి). రాష్ట్రాలు: చంద్రబాబు నాయుడు (ఏపీ), రేవంత్ రెడ్డి (తెలంగాణ), యోగి ఆదిత్యనాథ్ (యూపీ), దేవేంద్ర ఫడ్నవిస్ (మహారాష్ట్ర), ఒమర్ అబ్దుల్లా (జేకే) మరియు ఇతర రాష్ట్రాల సీఎంలు. అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల సీఎంలు మాత్రం ఈ సమావేశానికి హాజరుకాలేదు.

**హోర్ముజ్ జలసంధి ఎందుకు ముఖ్యం**
ప్రపంచ చమురు వాణిజ్యంలో సుమారు 20% కంటే ఎక్కువ వాటా ఈ సన్నని జలసంధి ద్వారానే జరుగుతుంది. ఒకవేళ యుద్ధం కారణంగా ఇది మూతపడితే, భారత్ వంటి దిగుమతులపై ఆధారపడే దేశాలకు ఇంధన ధరలు పెరగడం మరియు సరఫరా ఆగిపోవడం వంటి పెద్ద ముప్పు పొంచి ఉంది. అందుకే ప్రధాని పార్లమెంటు ఉభయసభల్లోనూ దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తూ దేశాన్ని అప్రమత్తం చేశారు. అంతర్జాతీయ సంక్షోభం వేళ భారత్ తన అంతర్గత వ్యవస్థను బలోపేతం చేసుకునేందుకు సిద్ధమైంది. ప్రధాని పిలుపునిచ్చినట్లుగా 'టీమ్ ఇండియా' గట్టిగా నిలబడితేనే ఈ ఆర్థిక తుపానును మనం సమర్థవంతంగా దాటగలము.

## చేగుంట పట్టణం లో కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం

### కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న చేగుంట సర్పంచ్ సండ్రుగు స్రవంతి సతీష్,పాలక వర్గం

**చేగుంట మార్చ్ 27 మెదక్ టుడే న్యూస్** చేగుంట పట్టణం లో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సర్పంచ్ సండ్రుగు స్రవంతి సతీష్ పాలక వర్గం ఆధ్వర్యశీలో హనుమాన్ ఆలయంలో కన్నుల పండుగగా శుక్రవారం రోజున జరిగింది .కళ్యాణ మహోత్సవ కార్యక్రమాని పంతులు రాఘవ శర్మ కళ్యాణం జరిపించారు అనంతరం వారు మాట్లాడుతూ సర్పంచ్ సండ్రుగు స్రవంతి సతీష్ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు చేగుంట గ్రామ ప్రజల క్షేమం కొరకు లక్ష్మీ గణపతి హోమం ధర్మతాయ హోమం చేసుకొని స్వామివారికి అంగరంగ వైభవంగా ఈరోజు సీతారాముల కళ్యాణం జరిగినది సర్పంచ్ స్రవంతి సతీష్ చేగుంట ప్రజల క్షేమం కొరకు తలంబ్రాలు రెండు ముత్యాలు ప్రతి ఇంటికి చేరాలని ప్రతి ఆడబిడ్డ రాముని యొక్క అనుగ్రహం పొందాలని వారు సంకల్పించినారు. అమ్మవారికి వెండి బార్సింగాలు పావుతులం వస్తే బ్రహ్మం ఇచ్చారు ఆ రాముల వారి అనుగ్రహం ఎప్పుడూ ఉండాలని ఆయన దీవించారు .గ్రామ ప్రజలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సండ్రుగు స్రవంతి సతీష్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు అందరూ పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను,అన్నప్రసాదాన్ని స్వీకరించారు.





# అమీన్పూర్ , బీరంగూడ డివిజన్ లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

సీతారాముల కల్యాణోత్సవాల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్
సొంత నిధులతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాల ప్రారంభం



అమీన్ పూర్ మార్చి : 27(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి లోకకల్యాణార్థం జరిగిన శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని వివిధ డివిజన్లలో వేడుకలు మిన్నంటాయి. అమీన్పూర్ మరియు బీరంగూడ డివిజన్లలోని పలు కాలనీలలో ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాలలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. ఆదర్శ పురుషుడు శ్రీరామచంద్రుని కృపాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. లోకపావనులైన సీతారాముల కల్యాణం చూసి తరించడం భక్తుల అదృష్టమని పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో పండగను జరుపుకుంటున్న ప్రజలందరికీ ఆయన శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రశేఖర్, గోపాల్, జ్ఞానేశ్వర్, అశోక్, శ్యామ్ మరియు ఎన్.ఎన్.జి యువసేన ప్రతినిధులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీతారాముల ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కాట సునీత రాజేష్ గౌడ్
అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్లలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు.
వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాట సునీత రాజేష్ గౌడ్ దంపతులు.

అమీన్‌పూర్ మార్చి : 27(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధిశ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని అమీన్‌పూర్ మరియు బీరంగూడ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో సీతారాముల కల్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీమతి మరియు శ్రీ కాట సునీత రాజేష్ గౌడ్ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అమీన్‌పూర్ గ్రామంలోని పలు దేవాలయాలతో పాటు ఓడిఎఫ్ కాలనీ, జవహర్ కాలనీ, ఎన్.ఎస్.ఎల్ కాలనీ మరియు లింగమయ్య కాలనీల్లో నిర్వహించిన కల్యాణ వేడుకలకు వారు విచ్చేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీలు వారికి ఘనస్వాగతం పలికాయి. దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వివిధ చోట్ల ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను వారు స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కాట సునీత రాజేష్ గౌడ్ మాట్లాడుతూ: "లోక కల్యాణం కోసం అవతరించిన శ్రీరామచంద్రుడు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయుడని, ఆయన చూపిన ధర్మ మార్గంలో పయనించడం మనందరి బాధ్యత" అని ఆమె పేర్కొన్నారు. "సీతారాముల కృపా కటాక్షాలతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని, పాడిపంటలు సమృద్ధిగా పండి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు" తెలిపారు. మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, భక్తి భావంతో పాటు సామాజిక ఐక్యత పెంపొందుతుందని వివరించారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, పేదలకు సేవ చేయడమే భగవంతుడికి ఇచ్చే నిజమైన కానుక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# రాఘవేంద్ర కాలనీలో కన్నుల పండువగా సీతారాముల కల్యాణం

వైభవంగా స్వామివారి తలంబ్రాలు,
పట్టువస్త్రాల ఊరేగింపు
భక్తిశ్రద్ధలతో పాల్గొన్న కాలనీ ప్రెసిడెంట్
మల్లేష్ - పావని దంపతులు
వేలాదిమంది భక్తులకు అన్నదాన కార్యక్రమం

అమీన్ పూర్ మార్చి :27(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాఘవేంద్ర కాలనీలోని అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. ఈ వేడుకలకు అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు మల్లేష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు నరసింహ గౌడ్ ని శాలువాతో ఘనంగా సత్కరించి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. అంతకుముందు, కాలనీ కో-ఆపరేటివ్ సొసైటీ నూతన అధ్యక్షులు శ్రీమతి పావని మరియు శ్రీ మల్లేష్ దంపతులు తమ నివాసం నుండి ఆలయం వరకు స్వామివారి పట్టువస్త్రాలను, తలంబ్రాలను మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మల్లేష్ మాట్లాడుతూ"కాలనీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రెండు మూడు రోజుల్లోనే, లోక రక్షకుడైన శ్రీరామచంద్రుని కల్యాణానికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించే అదృష్టం కలగడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. గత 20 ఏళ్లుగా మన రాఘవేంద్ర కాలనీలో స్వామివారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఈ ఏడాది నా వంతుగా ఈ సేవా భాగ్యం దక్కడం ఎంతో సంతోషాన్ని ఇస్తోంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన నరసింహ గౌడ్ గకి మా కాలనీ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాను" అని హర్షం వ్యక్తం చేశారు. అభయ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. రాఘవేంద్ర కాలనీలో ప్రతి పండుగను ఐకమత్యంతో జరుపుకుంటామని, ఈరోజు సీతారాముల కల్యాణం అందరి సహకారంతో అత్యంత అద్భుతంగా జరిగిందని తెలిపారు. ఆ స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని వారు కోరుకున్నారు. కల్యాణ మహోత్సవం అనంతరం ఆలయ ప్రాంగణంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు రెండు నుంచి మూడు వేల మంది భక్తులు ఈ అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర కాలనీ కాలనీ కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్స్, రాఘవేంద్ర కాలనీ పెద్దలు, అభయ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, మహిళలు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.





# క్రీడ ప్రాంగణం లో వాలీబాల్ గేమ్ జోన్ ప్రారంభోత్సవం



చేగుంట మార్చి 27 మెదక్ టుడే న్యూస్ చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణంలో వాలి బాల్ గేమ్ జోన్ ప్రారంభోత్సవం చేసిన సర్పంచ్ కాంచనపల్లి నవీన్ , సర్పంచ్ మాట్లాడుతూ "నేటి యువతలు క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ రేపటి



జాతీయస్థాయి క్రీడలను తీర్చిదిద్దే లక్ష్యంతో "ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంచనపల్లి నవీన్ , ఉప సర్పంచ్ కొలుపుల రామస్వామి, వార్డు సభ్యులు గండ్ల లక్ష్మి సత్యం, వర గంటి రమేష్, మేకల పద్మ బాలరాజు, కట్ట యాదమ్మ అంజా గౌడ్, శ్రీరామ్,మహేష్, శ్రీరామ్ గణేష్ యువకులు పాల్గొనడం జరిగినది

# సాయిబాబా కాలనీలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

ముఖ్య అతిథిగా హాజరైన
ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
మాజీ శాసనసభ్యుడు చౌలపల్లి ప్రతాపరెడ్డి
మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్ అప్ప
వైస్ చైర్మన్ అందే మోహన్

(స్పెషల్ కరస్పాండెంట్) షాద్‌నగర్,మార్చి,27,మెదక్ టుడే న్యూస్షాద్‌నగర్ పట్టణంలోని సాయిబాబా కాలనీలోని శివాలయం ప్రాంగణంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తుల నడుమ ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం శివాలయం పూజారి రమా మహేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కాలనీ అధ్యక్షుడు మంగ శంకర్ (ఏఎస్ఎస్జి) దంపతులు శ్రీరాములవారి తరఫున, గుమ్మడాల దుర్గాప్రసాద్ దంపతులు సీతమ్మవారి తరఫున కూర్చొని సంప్రదాయబద్ధంగా కళ్యాణం జరిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్ అప్ప, వైస్ చైర్మన్ అందే మోహన్, ఆరవ వార్డ్ కౌన్సిలర్ డి. రాజు నాయక్ లు కూడా ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు పురుషోత్తం రెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ టి కరుణాకర్, యువనాయకుడు కిరణ్ నాయక్ (లడ్డు) తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ..."శ్రీ సీతారాముల కళ్యాణం భారతీయ సంస్కృతి, సనాతన ధర్మానికి ప్రతీక. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సత్సంబంధాలను పెంపొందిస్తాయి. యువత ధర్మ మార్గంలో నడవాలి. మన సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని అన్నారు. అలాగే ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలిగామ శ్రీనివాసులు, కోశాధికారి షాప్ శ్రీశైలం, సమన్వయకర్త డా. కొమ్ము వెంకన్న బాబు, సీనియర్ న్యాయవాది బెన్నూరి చంద్రయ్య, బోర్‌వెల్ శ్రీరాములు గౌడ్, రామిరెడ్డి పురుషోత్తం రెడ్డి, హెల్త్ శ్రీనివాసులు, మందారం నరసింహులు, శివరాజు, 26వ వార్డ్ కౌన్సిలర్ శివ (ఎస్పీ), బ్యాంకు వెంకటయ్య, అమర్నాథ్ రెడ్డి, నాట్కో చంద్రశేఖర్ రెడ్డి, క్రాంతి కుమార్, రాయికల్ వెంకట్ రెడ్డి, గుంటి రమేష్, ఐటీ రాజేష్, ఎల్ఐసి రాములు నాయక్, సాయి రెడ్డి, ఆర్టీసీ తిరుపతయ్య, ఆర్టీసీ బాలస్వామి, ఎస్సై బాలస్వామి, పాల నరసింహులు, పోలీస్ రవి, రాంబాబు, విష్ణు (లడ్డు), మంగా శేఖర్, పవన్ (బోల్ట్), జెసి వెంకటయ్య, లాయర్ అంజయ్య, రామకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. భాను శర్మ 75 కిలోల బియ్యం అందించగా, శివ (ఎస్పీ) కిరాణా సామాన్లు సమకూర్చారు. రాంబాబు కూరగాయలు, అరటి పండ్లు అందించగా, రాయికల్ వెంకట్ రెడ్డి గ్యాస్ సిలిండర్ ఇచ్చారు. విష్ణు (లడ్డు) త్రాగునీరు, ప్లేట్లు, గ్లాసులు సమకూర్చారు. టీఆర్ఎస్ నాయకుడు కంటెస్టెడ్ కౌన్సిలర్ రాజేందర్ సింగ్ (టిప్పర్ రాజు) టెంట్ హౌస్ సామాన్లు అందించారు.

## శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్న సర్పంచ్ కాశబోయిన నాగమణి సుదర్శన్



**చేగుంట మార్చి 27 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం రాంపురం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి ఆలయంలో కన్నుల పండుగ జరిగింది కళ్యాణ మహోత్సవంలో గ్రామ సర్పంచ్ కాశబోయిన, నాగమణి సుదర్శన్ దేవాలయంలో, దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలను అత్యంత భక్తిశ్రద్ధలతో సమర్పించారు ప్రాంగణంలో అందంగా అలంకరించి కళ్యాణం జరిపించారు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను అన్న ప్రసాదాన్ని సేకరించారు శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని అన్నారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు చిన్నలు అక్క చెల్లెలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సాయిబాబా కాలనీ శివాలయం ప్రాంగణంలో కాలనీ పెద్దల సరదా సమావేశం



**(స్పెషల్ కరస్పాండెంట్)షాద్ నగర్,మార్చి,27,మెదక్ టుడే న్యూస్:**షాద్‌నగర్ పట్టణంలోని సాయిబాబా కాలనీ శివాలయం ప్రాంగణంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా కాలనీ పెద్దలు సరదాగా కలుసుకుని ఆత్మీయంగా గడిపారు. భక్తి పరవశంతో నిండిన ఆధ్యాత్మిక వాతావరణంలో వారు స్నేహపూర్వకంగా మాట్లాడుకుంటూ ఆనందంగా సమయం గడిపారు.ఈ సందర్భంగా డా. కొమ్ము వెంకన్న బాబు, జక్కుల శ్రీనివాసులు, జెసి వెంకటయ్య, ఐటీ రాజేష్, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాలనీలో ఐక్యత, పరస్పర అనుబంధాన్ని పెంపొందించే విధంగా ఇలాంటి సమావేశాలు ఎంతో ఉపయోగపడతాయని వారు అభిప్రాయపడ్డారు.మొత్తంగా ఈ సందర్భంగా జరిగిన సమావేశం కాలనీ పెద్దల మధ్య స్నేహబంధాలను మరింత బలపరిచిన సందర్భంగా నిలిచింది.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన హౌసింగ్ ఏ ఈ,రియాజుద్దీన్

**చేగుంట మార్చి 27 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం చందాయి పేట్ గ్రామాన్ని మండల హౌసింగ్ ఏ ఈ, రియాజుద్దీన్ శుక్రవారం గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా తో కలిసి గ్రామంలో నిర్మిస్తున్న 30 ఇండ్లను సందర్శించి, వివిధ దశలో ఉన్న ఇండ్ల నిర్మాణలను, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇండ్లను, పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్టిదారులకు ఇండ్ల నిర్మాణంలో వాడవలసిన ఇసుక,కంకర, సిమెంట్ , ఐరన్,ఎలా కలిపి వాడాలనే దానిపై లబ్దిదారులకు తెలియజేశారు, ప్రభుత్వ నిబంధన ప్రకారం వనులు జరుపుకుంటే బిల్లులువేనూ వెంటనే బిల్లులు రావడానికి తాను కృషి చేస్తానని లబ్దిదారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా,సెక్రటరీ కృష్ణ,కారోబార్ ఎల్లమేశ్వర్.లబ్దిదారులు సాజీద్, తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం

### వేడుకల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

### – లోక కళ్యాణం కోసమే రాముడు అవతరించాడు: తుమ్మల

**అమీన్‌పూర్, మార్చి 27:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని వివిధ కాలనీలు మరియు దేవాలయాల్లో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సీతారాముల కల్యాణ మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో అమీన్‌పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ సంస్కృతిలో రామాయణం ఒక జీవన వేదమని, ఆదర్శ పురుషుడైన శ్రీరాముడి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. లోక కళ్యాణం కోసం, అధర్మాన్ని నశింపజేయడానికే రామయ్య అవతరించాడని ఆయన కొనియాడారు. కాలనీల్లో భక్తులు స్వచ్ఛందంగా, ఐకమత్యంతో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని, ఈ కల్యాణ వేడుకలు చూస్తుంటే అమీన్‌పూర్ ప్రాంతమంతా అయోధ్యను తలపిస్తోందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. సీతారాముల ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం వివిధ చోట్ల ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొల్లూరి చంద్రకళ గోపాల్, సీనియర్ నాయకులు దాసు యాదవ్, తుమ్మల ప్రభాకర్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీల ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# అట్టహాసంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

### వేలాదిగా తరలివచ్చిన భక్తులు.. పాల్గొన్న మాజీ కౌన్సిలర్ బాలమణి బాలరాజ్ దంపతులు

**అమీన్‌పూర్, మార్చి :27(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి:**అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని శిరిడి సాయి కాలనీలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గత 20 ఏళ్లుగా ఆనవాయితీగా వస్తున్న ఈ వేడుకను, ఈ ఏడాది కూడా కాలనీ పెద్దల ఆధ్వర్యంలో కాలనీ వాసులందరూ కలిసికట్టుగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా స్థానిక మాజీ కౌన్సిలర్ బోయిని బాలమణి బాలరాజ్ దంపతులు విచ్చేసి, స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. వేలాదిమంది భక్తుల కోలాహలం మధ్య సీతారాముల కళ్యాణం కన్నుల పండువగా సాగింది. కళ్యాణం అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 3,000 నుండి 3,500 మంది భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అందరం కలిసికట్టుగా జరుపుకోవడం సంతోషకరం: బోయిని బాలమణి బాలరాజ్ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ బోయిని బాలమణి బాలరాజ్ మాట్లాడుతూ.. “గత 20 ఏళ్లుగా శిరిడి సాయి కాలనీలో సీతారాముల కళ్యాణాన్ని ఇంత వైభవంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది. కాలనీ వాసులందరూ కులమతాలకు అతీతంగా, ఒకే కుటుంబంలా కలిసికట్టుగా ఉండి ఈ వేడుకను విజయవంతం చేయడం అభినందనీయం. ఆ సీతారాముల ఆశీస్సులు కాలనీ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విరాజిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరిన్ని జరగాలి” అని ఆకాంక్షిం చారు. కాలనీ కమిటీ సభ్యులు, పెద్దలు కాలనీ మహిళలు, భక్తులు పాల్గొన్నారు..







# వందనపురిలో కన్నుల పండువగా సీతారాముల కల్యాణం

### చిన్న భద్రాచలాన్ని తలపించిన అభయ కోదండ రామస్వామి ఆలయం

### 4 వేల మందికి అన్నదానం చేసిన మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ దంపతులు

**అమీన్‌పూర్ మార్చి: 27(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని వందనపురి కాలనీలో వెలసిన శ్రీ అభయ కోదండ రామస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గత పది సంవత్సరాలుగా కాలనీవాసులు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వేడుకలు, ఈ ఏడాది వేలాది మంది భక్తుల సమక్షంలో కన్నుల పండువగా నిర్వహించబడ్డాయి.ఈ వేడుకల్లో భాగంగా అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ – మంజుల దంపతులు సుమారు 4,000 మంది భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారి కల్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నరసింహ గౌడ్ స్వయంగా పర్యవేక్షించి, అన్నప్రసాద వితరణ చేశారు. వారి సేవా నిరతిని గుర్తించిన ఆలయ కమిటీ సభ్యులు మరియు కాలనీవాసులు నరసింహ గౌడ్ దంపతులను శాలువాతో, మెమెంటోతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. “భద్రాచలంలో స్వామివారి కల్యాణం ఏ విధంగా జరుగుతుందో, అదే స్థాయిలో ఇక్కడ కూడా ‘చిన్న భద్రాచలం’ లాగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నాం. నందారం నరసింహ గౌడ్ గారి వంటి సేవా దృక్పథం ఉన్న నాయకుల సహకారం మరువలేనిది. వారికి స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, వారు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నాం” అని తెలిపారు.కల్యాణం అనంతరం సాయంత్రం వేళ స్వామివారిని కాలనీ వీధుల్లో ఘనంగా ఊరేగించారు. భక్తుల జయజయధ్వానాల మధ్య రామయ్య తండ్రి ఊరేగింపు శోభాయమానంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ మహిళా భక్తులు పాల్గొన్నారు.






printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail. medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, 9948265095.9494117870..